ప్రజాశక్తి
గురువారం 24 ఏప్రిల్ 2025
5
శ్రీకాకుళం



బాలికలదే పైచేయి

పదో తరగతి ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. 85.40 శాతం ఉత్తీర్ణత సాధించి శభాష్ అనిపించుకున్నారు. ఈ ఏడాది పరీక్షలకు 28,277 మంది హాజరు కాగా 23,219 మంది విద్యార్థులు (82.11 శాతం) పాసయ్యారు. గతేడాదితో పోలిస్తే ఉత్తీర్ణతా శాతం దిగజారింది. 2023-24 విద్యా సంవత్సరంలో 93.35 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా ఫలితాల పరంగా గతేడాది రెండో స్థానంలో ఉండగా, ఈ ఏడాది 14వ స్థానానికి పడిపోయింది. వ్యక్తిగత మార్కుల్లోనూ పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మందస మండలం హరిపురం జెడ్‌పి స్కూల్‌కు చెందిన కంచరాన జ్యోషిత 597 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానం దక్కించుకుని ప్రభుత్వ పాఠశాలల సత్తా చూపారు.

- 85.40 శాతం మంది ఉత్తీర్ణత సాధించిన బాలికలు
- జిల్లాలో 82.41శాతం ఉత్తీర్ణత నమోదు
- రాష్ట్రంలో రెండు నుంచి 14కు దిగజారిన జిల్లా ఫలితాలు
- జిల్లా టాపర్‌గా హరిపురం స్కూల్ విద్యార్థిని జోషిత


కంచరాన జోషిత
597/600


పాతోజు సాహితీ
597/600


శ్రావ్య లలితాంజలి
597/600



ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో ఈ ఏడాది మార్చి 17 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించిన పదో తరగతి పరీక్షలకు జిల్లాలో మొత్తం 28,277 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 23,219 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో బాలికలు 13,889 మంది పరీక్షలు రాయగా, 11,861 మంది పాసయ్యారు. 85.40 శాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్షలకు 14,287 మంది బాలురు హాజరు కాగా 11,358 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురు 79.50 శాతం మంది పాసయ్యారు. పలురకాల యాజమాన్యాల కింద పనిచేస్తున్న పాఠశాలలూ మంచి ఫలితాలను సాధించాయి. బిసి, ఎస్‌సి వసతిగృహాల్లో చదువుకున్న విద్యార్థులు అత్యధిక మార్కులు పొంది సత్తా చాటారు. ఎపి మోడల్ స్కూల్, కెజిబివి పాఠశాలల విద్యార్థులూ ఉత్తమ ఫలితాలు సాధించారు. మహాత్మా జ్యోతిరావు పూలే, ఎపి రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్, సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న స్కూల్స్ 90 శాతానికి పైగా ఫలితాలు సాధించాయి. మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలు అత్యధిక ఉత్తీర్ణతా (94.33 శాతం) సాధించాయి.

కుప్పిలి పాఠశాలలో దారుణ ఫలితాలు

మార్చి 23న నిర్వహించిన ఇంగ్లీష్ పరీక్ష సందర్భంగా చూచిరాతలు, ఉపాధ్యాయుల సస్పెన్షన్ల అంశం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన సంగతి తెలిసిందే. డిఇఒ తిరుమల చైతన్య దుందుడుకు వైఖరిని నిరసిస్తూ ఉపాధ్యాయులు పలురూపాల్లో ఆందోళనలకు దిగడంతో తర్వాత 13 మందిపై సస్పెన్షన్ ఎత్తివేశారు. పరీక్షల సమయంలో జరిగిన ఘటన విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ పరీక్షా కేంద్రంలో 51 మంది పరీక్షలు రాయగా నలుగురే పాసయ్యారు. ఎనిమిది శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. డిఇఒ తీరు వల్లే తమ పిల్లలు ఫెయిలై పోయారని పలువురు తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

టాప్ లేపారు

పదో తరగతి మందస మండలం మకరజ్వాల గ్రామానికి చెందిన కంచరాన జోషిత 600 మార్కులకు గాను 597 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల సత్తా చాటారు. ఈమె హరిపురం జెడ్‌పి స్కూల్‌లో పదో తరగతి చదివారు. జోషిత తండ్రి మాధవరావు, తల్లి లేపాక్షి ఇరువురూ ఉపాధ్యాయులే. అంతా ప్రయివేట్, కార్పొరేట్ మోజులో పడి పిల్లలను ఆయా స్కూళ్లకు పంపిస్తుంటే వీరు మాత్రం ప్రభుత్వ పాఠశాలకు పంపి ఆదర్శంగా నిలిచారంటూ గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని జోషితకు ప్రధానోపాధ్యాయులు జి.ఉమారాజు, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ కొంచాడ సురేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. సారవకోట మండలం బుడితి గ్రామానికి చెందిన పాతోజు సాహితీ 597 మార్కులు సాధించారు. ఈమె తండ్రి తిరుమలరావు, కళ్యాణిలు ఇరువురూ ఉపాధ్యాయులే. సోంపేట మండలం కొర్లాంకు చెందిన శ్రావ్య లలితాంజలి 597 మార్కులు సాధించింది. ఆమె తండ్రి సూర్యనారాయణ సోంపేట మండలం గొనకపాడు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. తల్లి జయలక్ష్మి గృహిణి. శ్రావ్య లలితాంజలి కాశీబుగ్గ శ్రీచైతన్య స్కూల్‌లో పదో తరగతి చదివింది.

మేనేజ్‌మెంట్ల వారీగా ఫలితాలు ఇలా...

మేనేజ్‌మెంట్	హాజరైన విద్యార్థులు	ఉత్తీర్ణత	శాతం
మహాత్మా జ్యోతిరావు పూలే స్కూల్స్	547	516	94.33
ప్రభుత్వ పాఠశాలలు	2,511	1,777	70.77
గిరిజన ఆశ్రమ పాఠశాలలు	608	506	83.22
కెజిబివి	987	883	89.46
మున్సిపల్ స్కూల్స్	1,171	861	75.53
మోడల్ స్కూల్స్	1,173	1051	89.60
ప్రైవేట్ స్కూల్స్	6,618	6,338	95.77
రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్	157	151	96.18
సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు	525	475	90.48
గిరిజన సంక్షేమ పాఠశాలలు	71	62	87.32
జిల్లా పరిషత్ స్కూల్స్	13,909	10,599	76.20
మొత్తం	28,277	23,219	82.11

ప్రథమ శ్రేణిలో అత్యధిక ఉత్తీర్ణులు బాలికలే

పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణతా శాతం పరంగా పైచేయి సాధించిన బాలికలు ప్రథమ, ద్వితీయ శ్రేణిలోనూ వారి హవా కనిపించింది. బాలికలు 5,888 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కాగా బాలురు 5,865 మంది ఉత్తీర్ణత చెందారు. ద్వితీయ శ్రేణిలో 5,844 మంది బాలికలు ఉత్తీర్ణత చెందగా బాలురు 5,726 మంది పాసయ్యారు.

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించారు. హరిపురం స్కూల్ విద్యార్థిని జోషిత 597 మార్కులు సాధించారు. పలు ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు రెండో స్థానం సాధించారు. రొంపివలస జెడ్‌పి స్కూల్, బూర్జ మండలం ఒవిపేట మోడల్ స్కూల్, నరసన్నపేటకు చెందిన మహాత్మా జ్యోతిరావు పూలే స్కూల్ విద్యార్థులు 593 మార్కులు చొప్పున సాధించి జిల్లాలో రెండో స్థానం దక్కించుకున్నారు.

ఉత్తీర్ణతా శ్రేణుల వారీగా...

ప్రథమ శ్రేణి : 19,114
ద్వితీయ శ్రేణి : 2,885
తృతీయ శ్రేణి : 1,220
మొత్తం 23,219

నాలుగేళ్లలో 'పది' ఉత్తీర్ణతా శాతం వివరాలు

సంవత్సరం	హాజరైన విద్యార్థులు	ఉత్తీర్ణత చెందిన విద్యార్థులు	శాతం
2021-22	35,944	28,116	78
2022-23	28,724	24,279	84.53
2023-24	28,745	26,836	93.35
2024-25	28,277	23,219	82.11



ర్యాలీలో పాల్గొన్న మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు, ఎస్‌పి

ఉగ్ర దాడి పిరికిపంద చర్య

కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఉగ్రవాదుల కాల్పుల ఘటనను నిరసిస్తూ నగరంలోని సూర్యమహల్ జంక్షన్ నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్ర దాడిలో మృతి చెందిన 28 మంది కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సూచనలతో 35 విమానాలను ఏర్పాటు చేసి 4,500 మందిని వారి స్వస్థలాలకు చేర్చామన్నారు. మృతదేహాలనూ కుటుంబాలకు చేరుస్తున్నామని చెప్పారు. ఈ దాడిలో రాష్ట్రానికి చెందిన ఇద్దరు పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమన్నారు.

జిల్లాకు చెందిన చంద్రమౌళి మృతదేహం బుధవారం రాత్రి విశాఖపట్నం చేరుకోనుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమానాశ్రయానికి వెళ్లి నివాళులర్పించనున్నారని తెలిపారు. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామన్నారు. దేశం మొత్తం బాధిత కుటుంబాల వెంట ఉందని, వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 'మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాంలో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ర్యాలీలో ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి, ఎమ్మెల్యే గొండు శంకర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పరిశీలిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

మండలంలోని బుడగట్లపాలెంలో ఈనెల 26న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. మండలంలోని బుడగట్లపాలెంలో ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. హెలీప్యాడ్, గ్రామసభ వేదిక నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ విధుల అమలుపై సమీక్షించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, ఆర్‌డిఒలు సాయిప్రత్యూష, కృష్ణమూర్తి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పి పరిశీలన

బుడగట్లపాలెం సిఎం పర్యటనా ప్రదేశంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలీప్యాడ్, సభా వేదిక, వాహనాల పార్కింగ్, కాన్వాయ్ రూట్‌మ్యాప్, సిబ్బంది కేటాయింపు, తదితర బందోబస్తు ఏర్పాట్లను పోలీసు అధికారులతో కలిసి ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి బుధవారం పర్యవేక్షించారు. అనంతరం బందోబస్తు, భద్రతా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సిఎం పర్యటనకు ఎటువంటి ఆటంకం, అంతరాయం లేకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పిలు పి.శ్రీనివాసరావు, కె.వి రమణ, డిఎస్‌పిలు వివేకానంద, వి.వెంకట అప్పారావు, ప్రసాదరావు, శేషాద్రి, సిఐలు, ఎస్‌ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

విజయవంతం కావాలి : మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి : సిఎం చంద్రబాబు పర్యటనలో ఎటువంటి లోపాలు తలెత్తనీయకుండా విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఈమేరకు ఒక ప్రకటనను బుధవారం విడుదల చేశారు. మత్స్యకార భరోసా పథకానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏ చిన్న విషయంలోనూ అలసత్వం కానీ నిర్లక్ష్యం కానీ వహించేందుకు వీల్లేదని పేర్కొన్నారు.

అధికారుల పనితీరు మారకపోతే ఉపేక్షించేది లేదు

ఎమ్మెల్యే కూన రవికుమార్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

ప్రజాశక్తి - సరుబుజ్జిలి

పలు శాఖల ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల పనితీరు మారకపోతే ఉపేక్షించేది లేదని పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కిల్లి రమాదేవి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇన్‌ఛార్జి ఎంపిడిఒ బి.వి ప్రసాదరావు పలు శాఖలపై సమీక్ష నిర్వహిస్తున్న సమయంలో వైసిపి జెడ్‌పిటిసి సురవరపు నాగేశ్వరరావు, షళంత్రి ఎంపిటిసి శివ్వాల సూర్యనారాయణ, టిడిపి సభ్యుల మధ్య కొంత గందరగోళ పరిస్థితి నెలకొంది. సమీక్షలో పలు శాఖల అధికారుల తీరుపై ఎమ్మెల్యే రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై క్షేత్రస్థాయిలో అధికారులు నిర్లక్ష్యం వహించడం మంచి పద్ధతి కాదన్నారు. ఇకపై అలా జరిగితే ఉపేక్షించనని హెచ్చరించారు. నియోజకవర్గంలో సాగునీటి వనరుల అభివృద్ధికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రూ.రెండు కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పలు కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాల మంజూరుకు ప్రభుత్వం రూ.ఆరు వేల కోట్లు కేటాయించిందన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం 134 సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. పేదల గృహ నిర్మాణాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా నాలా రద్దు చేసినట్లు తెలిపారు. అంతకుముందు సరుబుజ్జిలి గ్రామ సచివాలయ భవనంలో ప్రభుత్వం మహిళకు వంద కుట్టు మిషన్లు పంపిణీ చేయడంతో పాటు ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సమీపంలో కొత్తగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎల్.మధుసూదన్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కె.వి.జి సత్యనారాయణ, ఇఒపిఆర్‌డి బి.రామారావు, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

స్ఫూర్తివంతంగా మే డే

సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు


సమావేశంలో మాట్లాడుతున్న అమ్మన్నాయుడు

ప్రజాశక్తి - ఆమదాలవలస

మే ఒకటో తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను స్ఫూర్తివంతంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి పిలుపునిచ్చారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సిఐటియు మండల విస్తృత సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరల పెరుగుదల, అవసరాలు దృష్టిలో పెట్టుకుని కనీస వేతనం నెలకు రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, కనీస పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులను, అంగన్వాడీ, ఆశ తదితర స్కీమ్‌వర్కర్లను రెగ్యులర్ చేయాలన్నారు. అంగన్వాడీ, ఆశ స్కీమ్‌వర్కర్స్‌కు కనీస వేతనాలు ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ రద్దు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చివేసిందని విమర్శించారు. కార్మిక సంఘాలను బలహీనం చేసి యాజమాన్యాల శ్రమ దోపిడీని మరింత పెంచుకోవడం కోసం, యజమానుల దోపిడీని, అక్రమ తొలగింపులను, పనిభారాన్ని ప్రశ్నించే పరిస్థితి లేకుండా చేయడం కోసం లేబర్ కోడ్‌లు తెచ్చిందని తెలిపారు. దేశ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెడుతూ కార్మిక, కర్షకులకు ద్రోహం చేస్తోందన్నారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ పరిశ్రమలు, పోర్టులు, రైల్వేలు, ఎల్‌ఐసి, రక్షణ రంగం, గనులు, ప్రకృతి వనరులు దేశ ఆర్థిక సర్వస్వాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రైవేటీకరణను వేగవంతంగా అమలు చేస్తోందని విమర్శించారు. పోరాటాలతోనే హక్కులు సాధ్యమని, ఐక్య పోరాటాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ పి.లతాదేవి, సంతోష్, రమణ జి.భారతి, మీనాక్షి, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

డివిఇఒగా సురేష్ కుమార్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లా నూతన డివిఇఒగా రేగ సురేష్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లా గుర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఆయన ఉద్యోగోన్నతిపై డివిఇఒగా ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకు డివిఇఒగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తించిన ఎస్.తవిటినాయుడు విజయనగరం జిల్లా రెగ్యులర్ డివిఇఒగా ఉద్యోగోన్నతిపై వెళ్లారు. సురేష్‌కుమార్ 1992లో సర్వీస్ కమిషన్ ద్వారా కామర్స్ జూనియర్ లెక్చరర్‌గా వృత్తి జీవితం ప్రారంభించారు. విజయనగరం జిల్లా చినమేరంగి, గుమ్మలక్ష్మీపురం, గజపతినగరం మండలాల్లో పనిచేశారు. ఉద్యోగోన్నతిపై ప్రిన్సిపాల్‌గా ఎస్.కోట, గుమ్మలక్ష్మీపురం, గుర్ల కళాశాలల్లో పనిచేశారు. విజయనగరం జిల్లా డివిఇఒగా ఎఫ్‌ఎసి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. డివిఇఒగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఆర్‌ఐఒ దుర్గారావు, ప్రిన్సిపాల్స్ భీమేశ్వరరావు, వర్మ, నాగేంద్రశర్మ, వెంకటేశ్వరరావు, కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ప్రతినిధులు కె.నర్సింగరావు, ఎన్.వి.సత్యనారాయణ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.


పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా బుధవారం విడుదలైన పదోతరగతి ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చాయని మనస్థాపానికి గురైై విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శ్రీకాకుళం నగరంలో చోటుచేసుకుంది. నగరంలోని బలగ ప్రాంతంలో నివాసముంటున్న గురుగుబెల్లి వేణుగోపాలరావు (రోహిత్) నగరంలోని వికాస్ టాలెంట్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. బుధవారం విడుదలైన పరీక్షా ఫలితాల్లో 393 మార్కులు సాధించాడు. మార్కులు తక్కువ వచ్చాయని తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. తల్లి రాజ్యలక్ష్మి ఇంటి నుంచి బయటకు వెళ్లిన సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటికి తిరిగి వచ్చిన రాజ్యలక్ష్మి వేలాడుతూ కనిపించిన కొడుకుని చూసి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి కిందకు దించారు. రిమ్స్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని తండ్రి గురుగుబెల్లి అమ్మినాయుడు వైద్యారోగ్యశాఖలో విధులు నిర్వహిస్తున్నారు. తల్లి రాజ్యలక్ష్మి గృహిణి. అక్క ఇంజినీరింగ్ చదువుతోంది. వేణుగోపాలరావు మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రోహిత్ మృతదేహం

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

జలవనరుల మంత్రికి రైతు, కౌలు రైతుసంఘాల వినతి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, గొట్టాబ్యారేజీ ఆధునీకరణ చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు పొందూరు చందర్రావు, ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు వెలమల రమణ కోరారు. జిల్లాకు మంగళవారం వచ్చిన రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును శ్రీకాకుళంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాకుళం వ్యవసాయాధారిత జిల్లా అని, నదుల నీటిని సద్వినియోగం చేయడం వల్ల సస్యశ్యామలమవుతుందన్నారు. బడ్జెట్‌లో పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు. వంశధార రిజర్వాయర్‌ను పూర్తి చేసి శివారు భూముల వరకు రెండు పంటలకు నీరందించాలని విజ్ఞప్తి చేశారు. నేరడి వద్ద బ్యారేజీ నిర్మాణం చేయాలని, కేంద్రంతో గెజిట్ నోటిఫికేషన్ వేయించాలని కోరారు. గొట్టాబ్యారేజీ ఆధునీకరణకు రూ.1600 కోట్లు కేటాయించాలని, వంశధార నదిని బాహుద నదితో అనుసంధానం చేసి ఇచ్ఛాపురం వరకు సాగునీరు ఇవ్వాలన్నారు. నారాయణపురం ఆనకట్ట ఆధునీకరణ చేసి కుడి, ఎడమ కాలువల ద్వారా చివరి భూముల వరకు నీరు ఇవ్వాలని కోరారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను పూర్తి చేసి పలాసకు తాగునీరు, మూడు మండలాలకు సాగునీరు ఇవ్వాలన్నారు. మందస మండలంలోని గోపాలసాగరం మినీ రిజర్వాయర్‌గా చేసి మహేంద్రగిరి నుంచి వచ్చిన నీటిని మళ్లించాలని సూచించారు. బాహుదాపై ఉన్న 11 ఓపెన్ హెడ్ చానల్స్ మరమ్మతులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. పైడిగాం ప్రాజెక్టు ఆధునీకరణ పనులు వెంటనే ప్రారంభించాలని, వంశధార కాలువలకు షట్టర్లు బిగించాలని, ఎత్తిపోతల పథకాలు మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి చేశారు. అసంపూర్తిగా ఉన్న తండ్యాం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి మెట్ట భూములకు సాగునీరందించాలని కోరారు.


ఖాళీగా ఉన్న కుర్చీ

పశు వైద్యం మృగ్యం

● అందుబాటులో ఉండని వైద్యులు ● ఆందోళనలో పాడి రైతులు

ప్రజాశక్తి - బూర్జ

మండలంలో పశువైద్యసేవలు సక్రమంగా అందడం లేదని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం మూగ జీవాలకు వైద్యసేవలను అందించేందుకు వీలుగా ప్రతి రైతు భరోసా కేంద్రాల్లోనూ వెటర్నరీ అసిస్టెంట్లను నియమించి మూగ జీవాలకు పశువైద్య సేవలను అందించేందుకు చర్యలు చేపట్టారు. అలాగే మండల కేంద్రంలో పశు వైద్య శాఖాధికారి విధులను నిర్వహిస్తూ ఉండేవారు.

మండల కేంద్రానికి, చుట్టుపక్కల గ్రామాలకు పశువైద్య సేవలను అందించాల్సిన పశువైద్యాధికారి అనునిత్యం అందుబాటులో ఉండకపోవడం వలన పాడి రైతులు తీవ్ర అవస్థలకు గురవుతున్నామని, ఎప్పుడు వచ్చినా వైద్యాధికారి అందుబాటులో ఉండడం లేదని పాడి రైతులు వాపోతున్నారు. దినదినం తమ విలువైన పశువులు రోగాల బారిన పడి మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా వైద్యాధికారితో పాటు సిబ్బంది కూడా అందుబాటులో లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. పలుమార్లు సిబ్బందిని, వైద్యులను ప్రశ్నించినప్పటికీ తమకు సమాధానం ఉండడం లేదని ఇతర ప్రాంతాలకు వెళ్తున్నామని చెప్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. బుధవారం డొంకలపర్త రైతు భరోసా కేంద్రంలోని వెటర్నరీ అసిస్టెంట్ను బూర్జలో విధులకు ఏర్పాటు చేసి వైద్యాధికారి తన సొంత పనులకు వెళ్లిపోయారని, ఇదే సమయంలో డొంకలపర్తలో అసిస్టెంట్ లేకపోవడంతో పాడి పశువులను తీసుకువచ్చిన పాడి రైతులు వైద్యం అందక నిరాశతో వెనుతిరిగారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి విధులు సక్రమంగా నిర్వహించే వైద్యులను నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉగ్ర దాడి హేయమైన చర్య

ప్రజాశక్తి - కవిటి

జమ్మూ కాశ్మీర్లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్ర మూకలు జరిపిన దాడి హేయమైన చర్యని కళింగ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ అన్నారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి నివాళ్లర్పిస్తూ... బుధవారం సాయంత్రం కవిటి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అశోక్ సినిమా హాల్ వద్ద నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మృతులకు అంజలి ఘటించారు.

అనంతరం రాజేష్ మాట్లాడుతూ భయభ్రాంతులకు గురిచేసిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా కలకలం రేపిందని అన్నారు. ఈ సంఘటనను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చీకటి కృష్ణయ్య, బైపల్లి దాలయ్య, ప్రశాంత్, వెంకట్, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : 28 మంది పర్యాటకులను ఉగ్రవాదులు హతమార్చిన దుశ్చర్యలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు నివాళిగా జనసేన పతాకాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం కొవ్వొత్తులు చేతబట్టి పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.

రణస్థలం రూరల్: పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ...మృతులకు నివాళిగా రామతీర్థం కూడలి నుంచి పాత పెట్రోల్ బంక్ వరకు మౌనంగా కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, మాజీ ఎంపిపి డిజిఎం ఆనందరావు, కూటమి నాయకులు లెంక శ్యాం, పిషిని జగన్నాథంనాయుడు, లంక ప్రభాకర్, ముప్పిడి సురేష్, ఆసిరినాయుడు, బెందు మల్లేశ్వరరావు, మహేష్, డిజిఎం శ్రీను, భువనేశ్వరరావు, ఎంపిడిఒ ఈశ్వరరావు, ఎపిఎం మాధవీలత పాల్గొన్నారు.


కవిటి : కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న జన సైనికులు


ఇచ్ఛాపురం : కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న జనసేన నాయకులు



రణస్థలం రూరల్ : ర్యాలీ నిర్వహిస్తున్న కూటమి నాయకులు

సాక్షి కార్యాలయంపై దాడికి నిరసన

శ్రీకాకుళం : ఏలూరులోని సాక్షి కార్యాలయంపై దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఆయన అనుచరుల దాడిని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో బుధవారం జర్నలిస్టు, ప్రజా సంఘాలు నిరసన చేపట్టారు. శ్రీకాకుళం నగరంలోని స్థానిక డే అండ్ నైట్ కూడలి నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద మానవ హారం చేపట్టారు. పత్రిక స్వేచ్ఛపై దాడిని ఖండించాలి, ఎమ్మెల్యే చింతమనేనిని బర్తరఫ్ చేయాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు కొంక్యాన వేణుగోపాల్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు జోగి నాయుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి పి తేజేశ్వరరావు తదితరులు మాట్లాడారు. మీడియాపై దాడులను ప్రజా స్వామ్యవాదులంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రెండో పట్టణ సిఐ ఈశ్వరరావుకు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో దళిత జెఎసి జిల్లా కన్వీనర్ కంఠ వేణు, జిల్లా గ్రంథాలయ శాఖ కన్వీనర్ బి సూర్యారావు, సాక్షి బ్యూరో చీఫ్ కె.శివశంకర్, ఎడిషన్ ఇన్ఛార్జి కడారి రాజా, సాక్షి టివి బ్యూరో సునీల్, నాయకులు జి.వి నాగభూషణం, బి.వి.ఎస్ నాయుడు, శ్రీనివాసరావు, బాలు, బగాది అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ కూడలి వద్ద మానవహారంతో నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి ప్రతి క్కరూ సహకరించాలని నగరంపల్లి ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బమ్మిడి లక్ష్మీపతి కోరారు. బుధవారం ప్రభుత్వ బడిలో చేరుదాం కార్యక్రమం ద్వారా 70 మంది విద్యార్థులను ఆరో తరగతిలో చేర్పించారు. ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేరే విధంగా తల్లిదండ్రులు సహకరిం చాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం కేశవరావు, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో నదియా ప్రతిభ


బహుమతితో నదియా

కవిటి: కవిటికి చెందిన పులకల నదియా ఇంటర్ యూనివర్సిటీ బ్యాట్మెంటన్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి సత్తా చాటింది. కాకినాడ ఆదిత్య యూనివర్సిటీలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న నదియా కవిటి ఉషోదయ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ తర్ఫీదు పొందింది. అందులో భాగంగా కాకినాడలో నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్టు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు తమరాల జయరాం తెలిపారు. ఈ సందర్భంగా ఉషోదయ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చీఫ్ పాట్రన్ లోళ్ల రాజేష్, ఉషోదయ గౌరవ అధ్యక్షుడు బెందాళం చిట్టిబాబు, అధ్యక్షుడు ఆరంగి కృష్ణారావు, జెడ్పిటిసి మాజీ సభ్యుడు బెందాళం రమేష్, మాజీ సర్పంచులు బెందాళం వెంకటేశ్వరరావు, ఆరింగి మధు, పాండవ చంద్రశేఖర్, ఉషోదయ మాజీ అధ్యక్షులు పొల్లాయి లక్ష్మణమూర్తి, ఆరింగి త్రివిక్రమరావు, బెందాళం రంగారావు, బి.బాలభాస్కరరావు, బెందాళం విశ్వనాథం, మొగిలిపురి నాగేశ్వరరావు, జాతీయ, రాష్ట్ర బ్యాడ్మింటన్ అంపైర్లు తుంగాన శరత్, జన్ని భరత్ తదితరులు అభినందనలు తెలిపారు.

ఉపకరణాల పంపిణీ

కవిటి: మండలంలోని ఆర్.బెలగాం కాంప్లెక్స్, క్లస్టర్ పరిధిలోని సుమారు 27 పాఠశాలలకు బోధనోపకరణా లు, పుస్తకాలు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ చైర్మన్, హెచ్ఎం నమితా కుమారి సాహు మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ నిధులు సుమారు రూ.25వేలు వెచ్చించి ఈ ఉపకరణాలు అందించినట్టు తెలిపారు. దీనికి సహకరించిన ఎంఇఒ ధనుంజయ మజ్జికి కృతజ్ఞతలు తెలిపారు. కాంప్లెక్స్ కార్యదర్శి కె.రామారావు, ప్రధానోపాధ్యాయులు త్రినాథ్‌నాయుడు, దుదిష్టి రౌళో, రవి, అశోక్, నాయుడు, జగదీష్, మనోజ్ పాల్గొన్నారు.

'పది'లో మెరిసిన ప్రయివేట్ విద్యార్థులు

ప్రజాశక్తి - టెక్కలి

పదో తరగతి ఫలితాల్లో టెక్కలిలో పలు ప్రయివేట్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ముందంజలో ఉన్నారు. స్థానిక బిఎస్‌జెఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 93.33 శాతం ఫలితాలు సాధించగా, 8 మంది విద్యార్థులు 500కి పైబడి మార్కులు సాధించారు. అరుణ విద్యాలయానికి చెందిన విద్యార్థులు 92.86 శాతం ఫలితాలు సాధించగా, 17 మంది 500 పైబడి మార్కులు సాధించారు. మదర్ థెరిసా, అమ్మఒడి పాఠశాలకు చెందిన విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించారు. ఆదర్శ హైస్కూల్‌కి చెందిన విద్యార్థులు 94.44 శాతం ఫలితాలు సాధించగా, 8 మంది 500కి పైబడి మార్కులు సాధించారు. ఆర్‌సిఎం పాఠశాలకు చెందిన విద్యార్థులు 95 శాతం ఫలితాలు సాధించారు.

పలాస : పదో తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య పాఠశాలలో చదువుతున్న శ్రావ్య లలితాంజలి 597 మార్కులు సాదించి పట్టణానికి టాపర్‌గా నిలవగా, మదర్ థెరీసా పాఠశాలలో చదువుతన్న కొల్లి భవ్యశ్రీ 592 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచింది. సత్యసాయి విద్యావిహార్‌లో చదువుతున్న కొంచాడ హవీషా గాంధీ 590 మార్కులు సాధించారు. 590 మార్కులు సాధించారు. 59 మందికి 59 మంది శత శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులకు పాఠశాల చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి అభినందనలు తెలిపారు. స్మార్ట్ స్కూల్‌కు చెందిన తెప్పల రోహిత్ 590 మార్కులు సాదించి మూడో స్థానంలో నిలిచారు. పలాస మదర్ థెరీసా పాఠశాలలో కొల్లి భవ్యశ్రీ పాఠశాల టాపర్‌గా నిలిచారు. పాఠశాలలో 26 మంది విద్యార్థులు శత ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులకు పాఠశాల చైర్మన్ వజ్జ బాబూరావు, పాఠశాల కరస్పాండెంట్ వజ్జ గంగాభవాని, ఉపాధ్యాయులు విద్యార్థులకు


పలాస : విజయోత్సవంలో మదర్ థెరిసా యాజమాన్యం

అభినందనలు తెలిపారు. కాశీబుగ్గ స్మార్ట్ పాఠశాలలో తెప్పల రోహిత్ 590 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలవగా, పట్టణంలో మూడో స్థానంలో నిలిచారు. పాఠశాలలో 23 మంది విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించి విద్యార్థులకు పాఠశాల చైర్మన్ ఎవికె శాస్త్రి, కరస్పాండెంట్ లాభాల రమేష్ అభినందనలు తెలిపారు. పలాస మండలం కాశీబుగ్గ శ్రీసాయి శిరీష స్కూల్‌లో చదువుతున్న కింతల హేమ కుమారి 589 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచింది. పాఠశాలలో 57 మందికి 57 శత శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ కవిటి భారతి, కవిటి రేణుకేశ్వరరావు అభినందనలు తెలిపారు. పలాస గౌతమ్ స్కూల్‌లో చదువుతున్న బి.తేజ 575 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచాడు. 18 మంది విద్యార్థులకు 18 మంది శత శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరికి పాఠశాల చైర్మన్ దుర్గాప్రసాద్‌పాత్రో అభినందనలు తెలిపారు. పలాస మండలం టెక్కలిపట్నం శ్రీసాయి స్కూల్‌లో చదువుతున్న బి.సిద్ధు 585 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచాడు. 20 మందికి 20 మంది శత శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరికి పాఠశాల రంధి హేమ సుందరరావు అభినందనలు తెలిపారు. కాశీబుగ్గ లిటిల్ ఎంజిల్స్ స్కూల్‌లో చదువుతున్న జి.సౌమ్య 555 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. 14 మందికి 13 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖరరావు అభినందనలు తెలిపారు.


శ్రావ్య లలితాంజలి (597)


కొల్లి భవ్యశ్రీ (592)


హవీషా గాంధీ (590)


తెప్పల రోహిత్ (590)


పి.పవన్ (592)


పి.సింధుజ (572)

వజ్రపుకొత్తూరు : వివేకానంద రెసిడెన్షియల్ పాఠశాలలో పి.పవన్ 592, పి.సిందుజ 572 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. సాయివినీత్ పాఠశాల విద్యార్థి ఎ.కార్తీక్ 585 మార్కులు సాధించాడు. విద్యార్థులను వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ పెరాడ సోమేశ్వరరావు, సాయివినీత్ విద్యా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కోదండరావు, విశ్రాంతి డిప్యూటీ డిఎంహెచ్ఒ లీలా అభినందించారు.

పోలాకి: పదో తరగతి ఫలితాల్లో పోలాకి విశ్వశాంతి హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని డైరెక్టర్ మెట్ట జనార్ధనరావు తెలిపారు. తమ పాఠశాలలో ఎ.మేఘన 583 మార్కులు సాధించి సత్తాచాటారన్నారు. డి.అనుదీప్ 582 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే 500 మార్కులు దాటిన 28 మంది విద్యార్థులు సాదించారని పేర్కొన్నారు.

అలాగే శారద పాఠశాలలో బి.సందీప్‌కుమార్‌కి 574, కె.మీనాక్షి 556, డి.అనుష్క 500 మార్కులు సాధించారని డైరెక్టర్ కె.శ్రీకాంత్ తెలిపారు. అలాగే ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

అలాగే శ్రీచానుక్య హైస్కూల్‌లో ఎం.స్నేహ 576, బి.రాజారావు 572, ఎం.నవదీప్ 559 మార్కులు సాధించారని డైరెక్టర్ మెట్ట వైకుంఠరావు తెలిపారు.

రణస్థలం రూరల్: మండలంలోని నెలివాడ కూడలి వద్దనున్న ఆర్డర్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. ఈ ఫలితాల్లో ఇజ్జు వర్షిణి 592 మార్కులు సాధించింది. మండల కేంద్రంలో ఉన్న సూర్య స్కూల్ విద్యార్థి బి.వి.ఆర్.జి.పి గుప్త 591, ఎం.జాహ్నవి 589 మార్కులు సాధించారు. కోష్ట జంక్షన్‌లో ఉన్న శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థులు కురిమిని కృష్ణ 589, షర్మిళ 588, త్రినాథ్ 587, సక్సస్ స్కూల్ విద్యార్థులు కరిమజ్జి గోపీచంద్ 586, రెడ్డి ద్రాక్షాయని 586 సాధించారు.


వర్షిణి (592)


గుప్త (591)


ఎస్.ఎల్ చేతన్ (592)


లాస్యశ్రీ (590)

మెరిసిన 'న్యూసెంట్రల్ స్కూల్'

శ్రీకాకుళం : నగరంలోని పిఎన్ కాలనీలో ఉన్న న్యూ సెంట్రల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న ఎస్.ఎల్ చేతన్ 592 మార్కులు సాధించగా, ఎస్.లాస్యశ్రీ 590 మార్కులు సాధించింది. వారితో పాటు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను డైరక్టర్ పోలుమహంతి శ్రీకాంత్, ప్రిన్సిపాల్ బలివాడ మల్లేశ్వరరావులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న డిఐ రమేష్

రవీంద్రభారతి హవా

శ్రీకాకుళం : నగరంలోని చిన్నమండల వీధిలో గల రవీంద్రభారతి పాఠశాలలో విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఫలితాలను అందుకున్నారు. పాఠశాల విద్యార్థిని కె.హర్షవర్ధిని 584 మార్కు సాదించగా పి.అనిల్ కుమార్ (575), బి.దాస్మిత (570), పి.సౌమ్య (560), కె.నివేదిత (557) బి.దాస్నిక (557) మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను రవీంద్ర భారతి పాఠశాలల జిల్లా ఇన్‌ఛార్జి రమేష్, ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి ఎన్.వెంకటేష్, ఉత్తరాంధ్ర సిజిఎంజి.ఆర్.వసంత తదితరులు విద్యార్థులను అభినందించారు.

'సాయివిద్యా మందిర్' సత్ఫలితాలు

శ్రీకాకుళం : నగరంలోని పిఎన్ కాలనీలో ఉన్న సాయి విద్యామందిర్‌లో పది విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. డి.వర్ష 589 మార్కులు సాధించగా 550 - 589 మధ్య 30 శాతం, 500 - 549 మధ్య 25 శాతం, 400 నుంచి 450 మధ్య 40 శాతం, 400 లోపు ఉన్న వారు 5 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను యాజమాన్యంతో పాటు పేరెంట్స్ కమిటీ సభ్యులు అభినందించారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధ్యాపకులు

టెక్కలి ఫస్ట్ గాయత్రి


గాయత్రి

టెక్కలి : పదో తరగతి ఫలితాల్లో టెక్కలి రవీంద్రభారతి పాఠశాలకు చెందిన నానుబోలు గాయత్రి 593 మార్కులు సాధించి టెక్కలి మండలం ఫస్ట్‌గా నిలిచిందని పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ తెలిపారు. తమ పాఠశాలకు చెందిన ఈ విద్యార్థిని రవీంద్రభారతి విద్యాసంస్థల్లో జోనల్ స్థాయిలో ముందంజలో ఉన్నట్లు పేర్కొన్నారు. విజేత విద్యార్థినికి మిఠాయి తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు. అదే విధంగా తమ పాఠశాలకు చెందిన 34 మంది విద్యార్థుల్లో 20 మంది 500 మార్కులు పైబడి సాధించి ముందంజలో ఉన్నారని పద్మజ తెలిపారు.

సత్తాచాటిన భాష్యం


మౌనిక (594) సాత్విక్ (593)

శ్రీకాకుళం : రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో భాష్యం స్కూల్ శ్రీకాకుళం బ్రాంచ్ విద్యార్థులు సత్తాచాటారు. బొడ్డేపల్లి మౌనిక (594), ఎస్ సాత్విక్ (593), కె. శివజోషిత (591), కె జాహ్నవి (590) మార్కులతో ముందంజలో నిలిచారు. శతశాతం ఉత్తీర్ణతతో పాటు 66 మంది విద్యార్థులు 550పైగా మార్కుల సాధించగా, 51 మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు తెచ్చుకుని ప్రభంజనం సృష్టించారు. లెక్కల్లో 100కు 100 మార్కులు 31 మంది సాధించగా, 90కిపైగా 60 మంది పొందారు. సైన్స్‌లో 100కు 100 మార్కులు 10 మంది, 90కి పైగా మార్కులు సాధించిన వారు 95 మంది వరకు ఉన్నారు. సోషల్ పరీక్షలో 100కు 100 మార్కులు సాధించిన వారు 21 మంది, 90కి పైగా మార్కులు సాధించిన వారు 87 మంది ఉన్నారు. విద్యార్థులు సాధించిన విజయంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ విద్యార్థులను అభినందించారు. ఇంతటి విజయం వెనుక విశేష కృషి చేసిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, తల్లిదండ్రుల కు చైర్మన్ భాష్యం రామకృష్ణ, విశాఖ భాష్యం సంస్థల సిఇఒ ఎం.సత్యం, జోనల్ ఇన్‌ఛార్జ్ శివన్నారాయణ, ప్రిన్సిపల్ ఆర్.సురేష్, వైస్ ప్రిన్సిపాల్ వి.అనీల్, హెచ్ఎం రాకేష్ రాయ్ అభినందనలు తెలిపారు.

'ప్రగతి' ప్రభంజనం


సత్యతేజ (595), మనోజ్ కుమార్ (591)

పోలాకి: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రియాగ్రహారంలోని ప్రగతి హైస్కూల్ ప్రభంజనం సృష్టించిందని డైరెక్టర్ ఇలపండ గణపతిరావు తెలిపారు. తమ పాఠశాలలో చదువుతున్న సనపల సత్యతేజ 600/595 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించారని అన్నారు. పిలక మనోజ్‌కుమార్ 600/591 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారని తెలిపారు. ఈ ఏడాది 45 మంది విద్యార్థులు హాజరయ్యారని, అందులో 43 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. 590 పైబడిన వారు ఇద్దరు, 580 పై బడిన వారు ఐదుగురు, 550 పైబడిన వారు పది మంది, 500 పైబడిన వారు 16 మందని తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు డైరెక్టర్ గణపతిరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

టౌన్ ఫస్ట్ 'ఎస్‌విఎస్'

ఆమదాలవలస : పట్టణంలోని బొడ్డేపల్లిపేట వద్ద నున్న ఎస్‌విఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి పి.సాయి సిద్ధూ 600 మార్కులకు 594 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్‌గా నిలిచి సత్తా చాటాడు. ఈ పాఠశాల నుంచి 46 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 45 మంది ఉత్తీర్ణత సాధించి రికార్డును తిరగరాశారు. అలాగే శ్రీవాణి విద్యా నికేతన్ విద్యార్థులు 34 మంది పరీక్షలు రాయిగా 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కె.నిహారిక 588 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. అశోక పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 27 మంది పరీక్షలు రాయిగా 27 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాల నుంచి పి.సాత్విక 578 మార్కులు సాధించింది. సాయిరాం హైస్కూల్ విద్యార్థులు 22 మంది పరీక్షలు రాయిగా 22 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎస్.శశికళ 582 మార్కులు సాధించింది. సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులు 63 మంది పరీక్షలు రాయగా 58 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎస్.గుణశేఖర్ 590 మార్కులు సాధించాడు. రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థులు 12 మంది పరీక్షలు రాయగా 12 మంది ఉత్తీర్ణత సాధించారు. కార్తీక 580 మార్కులు సాధించింది.


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ ప్రతాప్ కుమార్

'రాజ్‌శ్రీనివాస్' విద్యార్థుల ప్రతిభ


మోక్షశ్రీని అభినందిస్తున్న భూదేవి

కొత్తూరు : పదో తరగతి ఫలితాల్లో శ్రీరాజ్‌శ్రీనివాస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇందులో ప్రథమ స్థానం పప్పు మోక్షశ్రీ 591, ద్వితీయ స్థానం కొండగొర్రె ఫణీంద్ర 590, తృతీయ స్థానం బెహరా కావ్య 589 మార్కులు సాధించారు. 57 మంది పరీక్ష రాయగా, 57 మంది ఉత్తీర్ణులయ్యారు. 550 మార్కులు దాటి 25 మంది, 500 మార్కులు దాటి 42 మందికి వచ్చాయని డైరక్టర్ బొడేపు భూదేవి తెలిపారు.

విశాఖ స్కూల్ ఉత్తమ ఫలితాలు


సాత్విక్ (549) పవన్ కుమార్ (513)

శ్రీకాకుళం: నగరంలోని బ్యాంకర్స్ కాలనీలో సాయి ప్రియదర్శిణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశాఖ స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఎస్ఆర్ఎం సాత్విక్ 549, పవన్ కుమార్ 513 మార్కులతో విజయాన్ని అందుకున్నారు. 80 శాతం మంది విద్యార్థులు 500పైబడి మార్కులు సాధించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ డా. కె.మధు సూదన్, హెచ్ఎం పి.రామారావు ఉపాధ్యాయులను అభినందించారు.

శార్వాణీ స్కూల్లో...

నగరంలోని అరసవల్లి రోడ్డులో ఉన్న శార్వాణి స్కూల్లో పది ఫలితాల్లో వాండ్రంగి వెంకట సత్య మణికంఠ 587 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానాన్ని దక్కించు కున్నాడు. మరో 38 మందికి 560 పైగా మార్కులు వచ్చాయి. తొమ్మిది మంది 550 పైగా మార్కులు సాధించారు. 17 మందికి 500లకు పైగా మార్కులు వచ్చాయి. శతశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను స్కూల్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, కరస్పాండెంట్ ఎ. ఆంజనేయులు, హెచ్ఎం కె.రేఖ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆక్స్‌ఫర్డు స్కూల్‌లో

నగరంలోని పాత హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న ఆక్స్‌ఫర్డు స్కూల్‌లో కె హాసిని, కె. సాయి స్పందన 593 మార్కులు సాధించారు. అలాగే ఎస్ఎస్‌వి లహరి 592 మార్కులు సాధించగా సిహెచ్ కార్తిక్ 591 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ డైరక్టర్లు అన్నెపు రమేష్, లావణ్య, ప్రిన్సిపాల్, విద్యార్థులను అభినందించారు.

'నవయుగ' విజయకేతనం

శ్రీకాకుళం : నగరంలోని డిసిసిబి కాలనీలో నవయుగ స్కూల్ విద్యార్థులు ఈ ఏడాది పది పరీక్షా ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించారు. పాఠశాలలో 29 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా వారంతా ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత సాధించారు. 25 మంది విద్యార్థులకు 500లకు పైగా మార్కులు వచ్చాయి. 589 మార్కులతో వెన్నెల చరిష్మా ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా స్కూల్ మేనేజింగ్ డైరక్టర్ సువ్వారి చలపతి, కరస్పాండెంట్ సువ్వారి సునీత, ప్రిన్సిపాల్ రాజాన శిరీష , డీన్ రామకృష్ణ విద్యార్థులను అభినందించారు.


ఛరిష్మా

'నారాయణ' టాపర్


సాహితీ (597)

నరసన్నపేట : పదో తరగతి ఫలితాల్లో నరసన్నపేట నారాయణ స్కూల్ పాతోజు సాహితి 600/597 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ అల్లు రమేష్, ఎజిఎం ఐ.రమేష్ తెలిపారు. ఈ మేరకు స్కూల్ ఆవరణలో బుధవారం మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే కె.గ్రీష్మ, డి.సాయిమేగన, ఎల్.అకాంక్ష, ఆర్.శ్రావ్యలు 600/595 మార్కులు సాధించారని అన్నారు. 590 మార్కులు పైబడిన విద్యార్థులు 20 మంది, 580 పైబడిన వారు 52 మంది, 570 పైబడిన వారు 71 మంది, 560 పై బడిన వారు 88 మంది, 550 మార్కులు పైబడిన వారు 96 మంది ఉన్నారని అన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు సిబ్బంది అభినందనలు తెలిపారు.


అభినందిస్తున్న స్కూల్ మేనేజ్‌మెంట్

'జ్ఞానజ్యోతి' అత్యుత్తమ ఫలితాలు

నరసన్నపేట : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీజ్ఞాన జ్యోతి స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించామని మేనేజ్‌మెంట్ వెలమల భాస్కరరావు తెలిపారు. నేతింటి లలిత 594, వెలమల కల్పన 592, కె.గుణశ్రీ 588, జి.రష్మిత 586, బి.పద్మావతి 585, ఎ.భానుప్రకాశ్ 585 మార్కులు సాధించారని అన్నారు. ప్రతిభ సాధించిన విద్యార్థులకు బోర రామారావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్షియమ, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ మురళీధరరావు

'భవిత' స్కూల్ సత్తా

ఆమదాలవలస: పట్టణంలోని భవిత స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో కె.తారకేశ్వరి 586 మార్కులు, ఎం.ఆదిత్య 584, కె.చాందిని 567, కె.శ్రీకాంత్ 551 మార్కులు సాధించారు. 11 మంది విద్యార్థులు 500 మార్కులకు పైబడి సాధించారు. 16 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 15 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుల య్యారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఎస్.మురళీధరరావు, డైరెక్టర్ ఎస్.సునీత, హెచ్ఎం కె.వెంకటేశ్వరరావు అభినందించారు.

'పది'ంతల... ఆనందం



కవిటి : అభిజిత్‌ను అభినందిస్తున్న ఎంఇఒ ధనుంజయ మజ్జి

ప్రజాశక్తి- కవిటి

పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. అత్యధిక మార్కులు సాధించి పదింతల ఆనందం పొందారు. మండలంలో 23 పాఠశాలల నుంచి 1014 మంది పరీక్షలకు హాజరు కాగా, వారిలో 866 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని రాజపురంలోని ఎపి ఆదర్శ, కొత్త కొజ్జరియా జిల్లా పరిషత్ ఉన్నత, బెలగాంలోని ఆర్కె ప్రయివేట్ పాఠశాలలు శతశాతం ఫలితాలు సాధించాయి. ముత్యాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జల్లు అభిజిత్ 587, సహలాలపుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఉదిత్ హత్తి 587 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బి పార్వతి 584 మార్కులతో మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రైవేట్ పాఠశాలల్లో ఆర్.బెలగాం ఆర్‌కె పాఠశాల విద్యార్థి గుజ్జు ప్రశాంత్ 589 మార్కులతో సత్తా చాటాడు. వీరికి ఎంఇఒ ధనుంజయ మజ్జి, అపోటా రాష్ట్ర కార్యదర్శి బృందావన్ దళాయి అభినందనలు తెలిపారు.

కెజిబివిలో..

కొత్తపాలెంలోని కెజిబివి పాఠశాలలో దూగాన గీతిక 562 మార్కులతో సత్తా చాటింది. మొత్తంగా పాఠశాలలో 36 మంది విద్యార్థులకు 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మి తెలిపారు. వీరిలో ముగ్గురు విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు.

మెళియాపుట్టి : మండలంలో కెజిబివి, నేలబొంతు గిరిజన ఆశ్రమ బాలికోన్నత, భరణికోట గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. గొప్పిలి ఉన్నత 93 శాతం, కరజాడ ఉన్నత 77 శాతం, పెద్దమడి బాలికోన్నత 77 శాతం, పెద్దమడి బాలురు రెసిడెన్షియల్ 87 శాతం, జాడుపల్లి ఉన్నత, 86 శాతం, చాపర జిల్లా పరిషత్ ఉన్నత 84 శాతం, మెళియాపుట్టి ఉన్నత 83 శాతం, కోసమాల ఉన్నత 96 శాతం, పెద్దపద్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత 96 శాతం, పెద్దలక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత 71 శాతం, పెద్దలక్ష్మీపురం గిరిజన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 88 శాతం, కోసమాల ఉన్నత పాఠశాలలో 591 మార్కులతో ఎస్.జ్యోత్స్న ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఇఒలు ఎస్.దేవేంద్రరావు, ఎం.పద్మనాభరావు అభినందనలు తెలిపారు.

టెక్కలి: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు ప్రతిభ చాటారు. బూరగాం పాఠశాలలో 43.48 శాతం ఫలితాలు సాధించగా, చాకిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు 61.29 శాతం ఫలితాలు సాధించారు. టెక్కలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 49.61 శాతం ఫలితాలు సాధించగా, లింగాలవలస 93.1, నర్సింగపల్లి 86.96, పోలవరం 78, రావివలస 65 శాతం, సీతాపురం 93.81 శాతం, తలగాం, నౌపాడ ఆర్‌ఎస్ 95.12 శాతం, టెక్కలి బాలుర ఆశ్రమ పాఠశాల 83.33, ప్రభుత్వ బాలికొన్నత పాఠశాల 75.63 శాతం, భీంపురం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాదించారు. మండలంలో 13 ప్రభుత్వ పాఠశాలల నుంచి 727 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 562 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 77.3 శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఇఒ దల్లి తులసీరావు రెడ్డి తెలిపారు.

ఇచ్ఛాపురం : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటింది. మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో తెలుగుబంచి చెందిన మెరుగు మౌనిక 588 మార్కులు, ఎపి మోడల్ స్కూల్‌కి చెందిన కథంబాల యామిని 581 మార్కులు సాధించారు. ఇచ్ఛాపురం మండలం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 16 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 1319 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, వారిలో1016 మంది ఉత్తీర్ణత సాధించారు. 152 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఇఒలు అప్పారావు, విశ్వనాథ్ అభినందించారు.

నందిగాం : పదో తరగతి ఫలితాల్లో కనితివూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 588 మార్కులతో గిన్ని అనుష్క మండల ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానం 582 మార్కులతో బాలక్ జస్వంత్‌సాయి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్కీదాసుపురం నిలిచింది. పెద్దతామరపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన గణేష్ దత్త 481 మార్కుతో తృతీయ స్థానంలో నిలిచాడు. కాపుతెంబూరు ఉన్నత పాఠశాల శాతం ఉత్తీర్ణత సాధించగా, రౌతు పురం ఉన్నత పాఠశాల 66 శాతం, నందిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 69 శాతం, అంబేద్కర్ గురుకుల పాఠశాల 80 శాతం, పెద్దవానాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 91 శాతం, కమిటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 61 శాతం, తురకలకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 70 శాతం, పెద్దతామరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 51 శాతం, నౌగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 89 శాతం, దిమిడిజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 85 శాతం, దేవలభద్ర 96 శాతం, లకితాస్‌పురం జిల్లా పరిశ్రమ ఉన్నత పాఠశాల 79 శాతం, నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 87, కెజిబివి 80 శాతం, జైపురం గిరిజన ఆశ్రమ పాఠశాల 90 శాతం, సవరలింగుపురం గిరిజన ఆశ్రమ పాఠశాల 82 శాతం, కమిటీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 75 శాతం, హరిదాసుపురం జిల్లా ఉన్నత పాఠశాల 67 ఉత్తీర్ణత సాధించారు.

పోలాకి: పదో తరగతి ఫలితాల్లో ఈదులవలస ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ తెలిపారు. రుంకు సుస్మిత 586 మార్కులు, మెట్ట రేస్మ 579, పల్లి త్రివేణి 575 మార్కులు సాధించారని అన్నారు. అలాగే 550 పైబడిన వారు 9 మంది, 500 పైబడిన వారు 26 మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. 83 మంది హజరు కాగా, 70 మంది పాసై 85 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

కోటబొమ్మాళి: పదో తరగతి ఫలితాల్లో కోటబొమ్మాళి జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు చెందిన ఎస్.కీర్తిక 589 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. లఖందిడ్డి ప్రభుత్వ పాఠశాలకు చెందిన బి.దివ్య 584 మార్కులు సాధించి ద్వితీయ స్థానం, కురుడు పాఠశాలకు చెందిన ఆర్.దుర్గాప్రసాద్ 580 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు.

చిన్నబమ్మిడి పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాల 77 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ ఎల్.వి.ప్రతాప్ తెలిపారు.

సోంపేట : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఇసుకలపాలెంకు ప్రవంతి 588 మార్కులు సాధించింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆమె అత్యధిక మార్కులు సాధించడంపై ఉపాధ్యాయులు, మత్స్యకార పెద్దలు పాపారావు, బి.ఈశ్వరరావు, బి.బాబూరావు, బి.రామారావు, బి.తిరుపతి, ఎంఇఒ..జోగారావు అభినందనలు తెలియజేశారు. ప్రవంతి తండ్రి రామారావు చేపల వేటకు వెళ్తూ... జీవనం సాగిస్తుండగా, తల్లి పుష్ప గృహిణి. సోంపేట మోడల్ స్కూల్లో 93 మంది విద్యార్థులకు గాను, 85 మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయినట్లు ప్రిన్సిపల్ చిన్నజి వర్మ తెలిపారు. కె.శ్రీహర్ష, వి.వైష్ణవి, ఎం.కృష్ణమూర్తి అత్యధిక మార్కులు సాధించినట్లు తెలిపారు.

పలాస : పదో తరగతి ఫలితాల్లో కాశీబుగ్గ హైస్కూల్లో కొణపల వీణ 587 మార్కులు సాధించింది. అదే పాఠశాలలో 268 మంది విద్యార్థులు గాను, 171 మంది ఉత్తీర్ణత సాధించారు. బ్రాహ్మణతర్లా ఉన్నత పాఠశాలలో జోగ నిరోష్ 585 సాధించి పాఠశాలకు ప్రథమ స్థానంగా నిలిచి. ఆదే పాఠశాలలో 112 మంది విద్యార్థులకు 92 మంది ఉత్తీర్ణత సాధించారు. పలాస ఉన్నత పాఠశాలలో బొంగి గాయత్రి 584 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. 236 మంది విద్యార్థులకు గాను, 162 మంది ఉత్తీర్ణత సాధించారు. రంగోయి పాఠశాలలో 85 మందికి గాను, 66 మంది, బొడ్డపాడ హైస్కూల్లో 61 మందికి గాను, 45 మంది, చిన్నబాడం పాఠశాలలో 78 మందికి 71 మంది ఉత్తీర్ణత సాదించారు.

కొత్తూరు : పదో తరగతి ఫలితాల్లో కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటుకున్నారని ప్రధానోపాధ్యాయులు గొర్లె తిరుమలరావు తెలిపారు. 48 మంది పరీక్షలకు హాజరు కాగా, 38మంది ఉత్తీర్ణులై 79 శాతం సాసయ్యాన్నారు. అత్యధిక మార్కులను బూరాడ రోజా సాధించిందన్నారు. గేదెల వినయ్ కుమార్ 545, వలురౌతు లక్ష్మి 538, బూరాడ జోషిన 537, సారికి ప్రదీక్ 533, దాసరి జయంత్ 528, తెంబూరు మణికంఠ 526, కోటిలింగాల హేమలత 510 మార్కులతో మెరుగైన ప్రతిభను సాధించారు.

వజ్రపుకొత్తూరు : పదో తరగతి ఫలితాల్లో మండలానికి సంబంధించి విద్యార్థులు 79.41 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ వెంకటరమణ తెలిపారు. పాతటెక్కలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎల్.అఖిల్ సాయి 589 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారన్నారు. బాతుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.లావ్య 579, పెదమురహరిపురం జిల్లా పాఠశాలకు చెందిన ఎస్.ఐశ్వర్య 579 మార్కులతో ద్వితీయ స్థానం, నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.యశ్వంత్ 578 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారన్నారు. 709 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 563 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని చెప్పారు.

రణస్థలం: పదో తరగతి ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 93 మంది విద్యార్థులకుగాను 93 విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించి అందరికి ఆదర్శమయ్యారు. గొర్లె యూగ్ని 600 మార్కులకు 590 మార్కులతో ప్రథమ స్థానంలో, లెంక దీపిక 588 మార్కులతో ద్వితీయ స్థానం, ఎం.స్వర్ణలత, కె.శ్వేతశ్రీ 580 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులు అందరికి ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీధర్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

లావేరు: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని తామాద మోడల్‌స్కూల్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. మండలంలో బుడతవలసకు చెందిన రౌతు హరిత 600 మార్కులకు 592 మార్కులు సాధించి మండలంలో ప్రథమస్థానంలో నిలిచింది. మురపాక జెడ్‌పి పాఠశాలకు చెందిన ఐ.రోహిణి 584 మార్కులతో రెండో స్థానాన్ని సాధించింది. తామాద మోడల్ స్కూల్‌కు చెందిన లావేరుకు చెందిన ఐ.జాహ్నవి 579 మార్కులు సంపాదించి మూడో స్థానాన్ని నిలబెట్టుకుంది. మండల వ్యాప్తంగా ఉన్న 12 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 40 మంది విద్యార్థులు 450 మార్కులు పైబడి మార్కులు సాధించారు. మండల వ్యాప్తంగా బాలికల ఉత్తీర్ణత శాతం 82.1 కాగా, బాలురు 66.75 శాతం సాధించారు. మండలం మొత్తం 77.86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ మజ్జి మురళీకృష్ణ తెలిపారు.

అలాగే మురపాక కెజిబివి పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన కె.కుసుమశ్రీ 578 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే ఎస్.లిఖిత 570 మార్కులతో పాఠశాల రెండో స్థానాన్ని సాధించింది. 550 మార్కులను నలుగురు విద్యార్థులు, 500పైగా మార్కులను పన్నెండు మంది విద్యార్థులు సాధించారు. మొత్తం 40 మంది పరీక్షలు రాయగా 39 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ బల్ల సుధ తెలిపారు.

జిల్లా ఫస్ట్ ఒపిపేట మోడల్ స్కూల్

బూర్జ: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ఒపిపేట మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. జిల్లాలో ఉన్న ఎనిమిది ఎపి మోడల్ స్కూళ్లకు సంబంధించి ఒపిపేట మోడల్ స్కూల్ విద్యార్థి బి.ఉదయ్ కుమార్ 593 మార్కులతో జిల్లాస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో వి.పునీత 590 మార్కులతో ద్వితీయ స్థానం, ఎన్.దుర్గాప్రసాద్ 586 మార్కులతో తృతీయ స్థానాలను సాధించినట్లు తెలిపారు. అలాగే 95 శాతం ఉత్తీర్ణతతో ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయనతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

అలాగే మండలంలో 464 మంది విద్యార్థులకు గాను 411 మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో 88.58. శాతం ఉత్తీర్ణత సాధించారు. 95 శాతం ఉత్తీర్ణతతో మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో 97.92 శాతం, మోడల్ స్కూల్ 95 శాతం, కొల్లివలస 93.33 శాతం, 90 శాతం పాలవలస జిల్లా పరిషత్ హైస్కూల్, బూర్జ 88 శాతం, జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్‌లు గుత్తావల్లి, కె.కె.రాజపురం, ఒపిపేట 80 శాతం, 79 శాతం తోటవాడ, 75 శాతం మామిడివలస ఉత్తీర్ణత సాధించారు.



సోంపేట: ప్రవంతిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు



లావేరు: కుసుమశ్రీకి స్వీట్ తినిపిస్తున్న ప్రిన్సిపాల్ సుధ, విద్యార్థిని తండ్రి

పొందూరు: పదోతరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి సత్తాను చాటారు. మండలంలో మొత్తం 743 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 550 మంది విద్యార్థులు పాసై 74 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు మండల విద్యాధికారులు జి.శ్రీరాములు, పి.రాజారావు తెలిపారు. వావిలపల్లిపేట ఎపి మోడల్‌స్కూల్‌లో 90 మంది విద్యార్థులకు 83 మంది పాసై 92 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఎం.వినీషకు 585 మార్కులు, ఎం.వంశీకృష్ణకు 569 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ హెచ్.ప్రభాకర్ తెలిపారు. పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 192 మందికి 127 మంది పాసై 66 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో పి.వెంకటసాయి కిరణ్‌కు 583 మార్కులు, బి.ప్రీతి 567 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం పి.వెంకటరావు తెలిపారు. అలాగే లోలుగు కెజిబివిలో 39 మందికి 34 మంది ఉత్తీర్ణత సాధించి 87శాతం సాధించారు. వీరిలో ఎం.రాజేశ్వరి 557 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రేవతి సౌమ్య తెలిపారు. అలాగే మహాత్మజ్యోతిభాపూలే రెసిడెన్సియల్ పాఠశాలలో 29 మంది విద్యార్థులకు 23 మంది పాసై 79 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో పి.తులసీరాం 553 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బొత్స ప్రసాద్ తెలిపారు. అలాగే రాపాక జెడ్‌పిహెచ్‌ఎస్‌లో 31 మందికి 13 మంది పాసై 42 శాతం ఉత్తీర్ణత సాధించారు. కింతలి జెడ్‌పిహెచ్‌ఎస్‌లో 144 మందికి 130 మంది పాసై 90శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో కె.రేఖక 583 మార్కులు, కె.షర్మిల 582 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం గోవిందరాజులు తెలిపారు. లోలుగు జెడ్‌పిహెచ్‌ఎస్‌లో 105 మందికి 48 మంది పాసై 46 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎం.భార్గవి 539 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం సంజీవరావు తెలిపారు. పిల్లలవలస జెడ్‌పిహెచ్‌ఎస్‌లో 35 మందికి 26 మంది పాసై 74 శాతం ఉత్తీర్ణత సాధించారు. పి.జ్యోతిప్రకాశ్ 565 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం కాసులు బాబు తెలిపారు. తాడివలస జెడ్‌పిహెచ్‌ఎస్‌లో 56 మందికి 46 మంది పాసై 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో బి.అంకిత 579 మార్కులు, బి.అఖిల 576 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం బల్లకంటయ్య తెలిపారు. తోలాపి జెడ్‌పిహెచ్‌ఎస్‌లో 22 మందికి 20 మంది పాసై 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. కె.భార్గవరామ్ 562 మార్కులు, బి.బార్గవి 555 మార్కులు సాధించారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న విప్ అశోక్

భవన నిర్మాణానికి స్థల పరిశీలన

ఇచ్ఛాపురం: మండలంలోని ధర్మపురంపురం పంచాయతీలో సామాజిక భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ బుధవారం పరిశీలించారు. ఈ సామాజిక భవనం నిర్మాణానికి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎంపీ నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేశారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీరావు, ధర్మపురం పెద్దలు డి.కామేశ్వరరావు, ఎస్.సహదేవ్, పి.హేమరాజు, పైల తులసయ్య, పి.సోమయ్య, పి.భైరాగి, పి.కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి కిషోర్‌బాబు

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

సోంపేట: మే 10న స్థానిక కోర్టుల సముదాయం వద్ద నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు కె.కిషోర్‌బాబు కోరారు. ఈ మేరకు బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో పోలీస్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఏయే పోలీస్ స్టేషన్లలో ఎన్నెన్ని క్రిమినల్ కాంపౌండ్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయో, ఎన్ని కేసులను జాతీయ అదాలత్‌కు రిఫర్ చేస్తారో తెలుసుకున్నారు. ఈసారి ఎక్కువ కేసులను రాజీ చేయాలని తెలియజేశారు. ఎ.రాము, సోంపేట సిఐ మంగరాజు, మందస, బారువ, కంచిలి ఎస్‌ఐలు కె.కృష్ణప్రసాద్, హరిబాబు నాయుడు, పేరినాయుడు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు ఆరు దరఖాస్తులు

పలాస : పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్‌లో ఆరు దరఖాస్తులు అందాయని మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు తెలిపారు. టిడ్కో ఇళ్ల కేటాయింపులకు సంబంధించి పలు దరఖాస్తులు వచ్చాయని, ముఖ్యంగా అర్బన్ లే-అవుట్ లలో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి పెండింగ్ బిల్లులు వంటి సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారని అన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయాలి

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అన్ని బ్యాంకులూ పూర్తి చేయాలని రామారావు సూచించారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో టౌన్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన అన్ని కార్పొరేషన్ లోన్లను, డ్వాక్రా సంఘాలు రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.

మే 6 నుంచి సిరిమానోత్సవం

శ్రీకాకుళం: శ్రీకాకుళం నగరంలో గ్రామదేవత ఉత్సవాలను మే 6 నుంచి జూన్ 10 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు డిపి దేవ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ఉత్సవాల నిర్వహణకు ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ సిరిమాను వేడుకల్లో ప్రభుత్వ శాఖల భాగస్వామ్యం తప్పనిసరని సూచించారు. పోలీసు, నగరపాలక సంస్థ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ వంటి శాఖల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఈ వేడుకలకు పెద్దఎత్తున ప్రజలు హాజరవుతారని, వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో కెఆర్‌సి ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, తహశీల్దార్ గణపతిరావు, ఇరిగేషన్, రెవెన్యూ, దేవాదాయ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ, అధికారులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు ఎల్.రామలింగేశ్వర స్వామి, మావూరు శేఖర్, నక్క శంకరరావు, కల్లేపల్లి సోంబాబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని సింగుపురంలో క్రాంతి విద్యానికేతన్‌లో ఏర్పాటు చేసిన బాల తరంగని హార్ట్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని, దానిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. విద్యతోనే గౌరవం, సంపాదన, కీర్తి లభిస్తుందన్నారు. గురువులను గౌరవిస్తూ ప్రణాళికాబద్ధంగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుండ అమ్మడు, సర్పంచ్ గుండ ఆదిత్య నాయుడు, మాజీ సర్పంచ్ గుండ మోహనరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే ప్రగతి సాధ్యం

ప్రజాశక్తి- రణస్థలం

వికలాంగ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానానికి రావాలంటే కేవలం విద్య ఒక్కటే మార్గ నిర్దేశకం అవుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జె.ఆర్.పురం మండల పరిషత్ పాఠశాల ఆవరణలో బుధవారం వికలాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల ప్రగతి విద్య ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. ప్రతిఒక్కరూ వికలాంగులను చిన్నచూపు చూడకుండా ప్రేమతో చూడాలని, వారికి ఏకష్టం వచ్చినా తక్షణమే స్పందించి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు డిజిఎం ఆనందరావు, శ్రీనివాసరావు, పాఠశాల హెచ్‌ఎంలు బి.రమణయ్య, అరుణకుమారి, భవిత కేంద్రం ఐఇఆర్ పిఎస్‌లు గోరు మాధురి, ఎం.బాలరాజు, ఎం.రూపాదేవి, ఎస్.రమణ, వికలాంగ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కవిటి: సమగ్ర శిక్ష ద్వారా వికలాంగ విద్యార్థులకు ఉచితంగా అందించే ఉపకరణాలు వినియోగించుకోవాలని ఎంఇఒ ధనుంజయ మజ్జి సూచించారు. మండల విద్యా వనరుల కేంద్రం వద్ద బుధవారం వికలాంగులకు ట్రై సైకిళ్లను, ఉపకరణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఆర్‌ఎంటిలు, ఐటిఆర్‌పిలు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం


ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఆంగ్ల భాషా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆంగ్ల ఉపాధ్యాయులు షణ్ముఖరావు మాట్లాడుతూ ఆంగ్ల కవి విలియం షేక్స్పియర్ జనన, మరణ దినం ఏప్రిల్ 23న ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నాఉ. ప్రపంచంలో అన్ని భాషలకు వారధి ఇంగ్లిష్ అని, కేవలం రెండు వేలు పదాలు వస్తే సులభంగా మాట్లాడగలమని అన్నారు. భయం వల్లే ఆంగ్లంలో మాట్లాడలేకపోతున్నామని తెలిపారు. భయం పోగొట్టడానికి ఆంగ్లంలో వివిధ కళా జాతాలు, బోధనోపకరణాలు ప్రదర్శించారు. అనంతరం 50 మంది ఆంగ్ల కవుల చిత్రపటాలు ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవిందరావు, ఆంగ్ల ఉపాధ్యాయులు అప్పారావు, రాము, గోపి, గౌరి, అప్పలనాయుడు, గోవింద, దామోదరరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: మండలంలోని కొలిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరేంద్రనాథ్ పట్నాయక్ మాట్లాడుతూ ఆంగ్ల భాష నేర్చుకోవడం వల్ల కలిగే లాభాలువివరించారు. అనంతరం ఆంగ్ల భాష ఉపాధ్యాయులు మినుచంద్ర మండల్, సోమేశ్వరరావుని సన్మానించారు. అనంతరం పదో తరగతిలో ఉత్తీర్ణన సాధించిన విద్యార్థులకు మిఠాయిలు తినిపించి అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్ మహంతి, ఉపాధ్యాయులు నిలిప్, మినిచంద్ర పాల్గొన్నారు.

పలాస : మండలంలోని బ్రాహ్మణతర్లా ఆంగ్ల భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా విలియం షేక్స్పియర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అలాగే తెలుగు, హిందీ, ఆంగ్ల పుస్తక రచయితల వంద ఛాయా చిత్రాలను ప్రదర్శించారు. అనంతరం ఆంగ్ల ఉపాధ్యాయులు రమణారావు, మధుబాబు, యామినిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.రమణారావు, ఉపాధ్యాయులు ఈశ్వరరావు, రమేష్, శ్రీనివాసరావు, సుధాకుమారి, పద్మలోచన పాల్గొన్నారు.

శ్రీకాకుళం: పోటీ ప్రపంచంలో నైపుణ్య అభివృద్ధికి ఆంగ్ల భాష నేర్చుకోవడం అవసరమని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కె.సూర్య చంద్రరావు అన్నారు. బుధవారం ప్రభుత్వ మహిళా కళాశాలలో ఆంగ్లభాషా దినోత్సవాన్ని సంబంధిత శాఖ ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల భాషలో నైపుణ్యం సంపాధించడం వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. అదే విధంగా పోటీపరీక్షల్లో ఇంగ్లీష్ భాష ప్రాధాన్యతను ఆయన వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శంకర నారాయణ, అకడమిక్ కో-ఆర్డినేటర్ సిహెచ్ కృష్ణారావు, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ ఎస్.పద్మావతి, టి.ఆదిలక్ష్మి, డా. ఎన్.చిన్నారావు, ఆంగ్ల విభాగ అధిపతి కె.మౌనిక, కనకదుర్గ, కరుణ తదితరులు హాజరయ్యారు.



కోటబొమ్మాళి : బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

విద్యారంగంపై ప్రత్యేక దృష్టి



పుస్తకాలు అందజేస్తున్న నాయకులు

కవిటి: ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టిసారించి పనిచేస్తోందని, అందులో భాగంగానే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం, ఉచితంగా పుస్తకాలు అందిస్తున్నట్లు జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు బెందాళం రమేష్ అన్నారు. కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రతి వ్యక్తికీ అత్యవసరమని, దాన్ని ప్రతి వ్యక్తికీ ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ పేడాడ రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులు వినియోగించుకుని భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమని, ఇందులో విజయం సాధించిన వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరింగి మధు, ఉషోదయ యువజన సంఘం అధ్యక్షుడు ఆరింగి కృష్ణారావు, ఆరంగి త్రివిక్రమరావు, విద్యా కమిటీ ఛైర్మన్ తెప్పల మోహనరావు, భావన రవి, బి.సురేష్, చక్రధర, ప్రగడ మణిబాబు, జి.రామారావు, బి.రంగారావు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి- లావేరు

ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా బుధవారం లావేరు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ పుస్తకం మంచి నేస్తమన్నారు. ఈ ప్రదర్శనలో రామాయణం, మహాభారతం, ఇతిహాసాలు, నాటికలు, ఇయర్ బుక్స్, నిఘంటువులు, పోటీ పరీక్షలకు సంబంధించిన 200 పుస్తకాలు ఉంచారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయం తరపున బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి ఎం.ప్రకాశరావు, గ్రంథాలయ సహాయకులు టి.వీరభద్రుడు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

అదపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, హెచ్‌ఎం పి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో పుస్తక వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిధర్ మాట్లాడుతూ విజ్ఞానం పుస్తకాల ద్వారానే అందుతుందన్నారు. కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా నాయకులు గురుగుబిల్లి బాలకృష్ణ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బి.వెంకటరమణ, యుటిఎఫ్ నాయకులు బొడ్డేపల్లి జగన్నాథరావు, పి. లక్ష్మణరావు, బిఎస్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.ఉదయ్ కుమార్, ఎపిటిఎఫ్ నాయకులు ఎం.వి కామేశ్వర్, పిఆర్‌టియు నాయకులు జి.రుద్ర ప్రతాప్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు అగతముడి వాసుదేవరావు, పి.మురళి తదితరులు పాల్గొన్నారు.



లావేరు : పుస్తక వారోత్సవాలను ప్రారంభిస్తున్న గిరిధర్ తదితరులు

శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్ రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప గ్రంథాలయాధికారి వివిజిఎస్.శంకరరావు, మురళీకృష్ణ, యు.కళ్యాణి, టి.రాంబాబు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయం 2.0పై సమీక్ష

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యాన చేపడుతున్న నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి అధికారులతో బుధవారం సమీక్షించారు. ఇప్పటివరకు నాటుసారా కేసుల్లో అరెస్టు అయిన వారిని బైండోవర్ చేయాలని సూచించారు. బెల్టుషాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. సమావేశంలో ఎఇఎస్ గోపాలకృష్ణ, సిఐలు మీరాసాహెబ్, రమణమూర్తి, అనురాధ ఉన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ఇచ్ఛాపురం : మండలంలోని అన్ని ప్రయివేటు పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రభుత్వం అందిస్తున్న 25 శాతం ఉచిత అడ్మిషన్లకు అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఎంఇఒలు కురమాన అప్పారావు, ఎస్.విశ్వనాథం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత అడ్మిషన్ల నమోదుకు ww.govt వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. లేకుంటే నేరుగా ఎంఆర్‌సి కార్యాలయానికి ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సచివాయాల్లో, మీసేవ, ఇంటర్‌నెట్ కేంద్రాల్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఐదేళ్లు నిండి తెల్లరేషన్ కార్డుదారులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ముగిసిన దూరవిద్య పరీక్షలు

టెక్కలి : టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 2న ప్రారంభమైన వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డిగ్రీ, పిజి దూరవిద్య పరీక్షలు బుధవారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందమ్మ తెలిపారు. 21 రోజులు పాటు సాగిన దూరవిద్య పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు పేర్కొన్నారు. కాగా, పరీక్షల నిర్వహణపై స్థానికంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

సివిల్స్ విజేతకు అభినందనలు

కవిటి: ఇటీవల విడుదలైన సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో 790 ర్యాంకు సాధించిన లింగుడు జోష్ బాబు గర్వకారణంగా నిలిచారని అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షుడు గొరకల వసంతరావు ఒక ప్రకటనలో అన్నారు. జిల్లాలో కోటబొమ్మాళి మండలం తల్లిపేటకు చెందిన జోష్‌బాబు అగ్నికుల క్షత్రియ సంఘానికి గౌరవౌరవాన్ని తీసుకొచ్చారని వారు కొనియాడారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి అత్యున్నత స్థాయికి ఎదిగిన జోష్ బాబు ప్రస్తుత తరానికి ఆదర్శప్రాయుడని అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులకల శ్రీరాములు, అగ్నికుల క్షత్రియ సంఘం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జుత్తు నీలకంఠం, గౌరవాధ్యక్షుడు రెయ్యి కోదండ కృష్ణ, కోశాధికారి దుమ్ము లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు తుమ్మల విజయ్ హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా 'గొండు' వర్ధంతి

శ్రీకాకుళం రూరల్: గార మండలం అంపోలులో మాజీ ఎమ్మెల్సీ గొండు నర్సింగరావు 4వ వర్ధంతి వేడుకలను వైసిపి నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఘాట్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

అన్యాయంగా తొలగించారు

బూర్జ: మండల కేంద్రంలో గ్రీన్ అంబాసిడర్‌గా పనిచేస్తున్న తనను అన్యాయంగా కార్యదర్శి తొలగించారని గ్రామానికి చెందిన ఎర్రయ్య బుధవారం ఆవేదన వ్యక్తం చేశాడు. ఎన్నో ఏళ్లుగా సక్రమంగా విధులు నిర్వహిస్తున్న తనను కనీసం వివరణ ఇవ్వకుండా విధుల నుంచి తొలగించారన్నారు. నిరుపేదనైనా తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు. ఇదే విషయాన్ని ఎంపిడిఒను వివరణ కోరగా తన దృష్టికి రాలేదన్నారు. అలాగే ఇఒపిఆర్‌డి విజయలక్ష్మిని వివరణ కోరగా తన దృష్టికి రాలేదని, ఒకవేళ ఎవరినైనా నియమించి నప్పటికీ వారికి జీతం ఇవ్వడం జరగదని స్పష్టం చేశారు. తాత్కాలిక విధుల నుంచి తొలగించిన సెక్రటరీని వివరణ కోరుతామని తెలిపారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

పొందూరు: స్థానిక మేజర్ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో గురువారం ఎమ్మెల్యే కూన రవికుమార్ పాల్గొంటారని టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహనరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలో నూతన సచివాలయ భవనం, చెత్త సేకరణ కేంద్రాన్ని ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.